## మాజీ కౌన్సిలర్‌కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



మెదక్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వెంకటరమణ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బుధవారం వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె వెంట మున్సిపల్ మాజీ చైర్మన్లు బట్టి జగపతి, అరెళ్ల మల్లికార్జున్‌గౌడ్, పార్టీ పట్టణ కో కన్వీనర్లు లింగారెడ్డి, కృష్ణాగౌడ్, నాయకులు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## దొంగతనం కేసులో నిందితుల అరెస్ట్



పోలీసుల నిందితులను సమావేశంలో ప్రవేశపెట్టిన సీఐ వెంకటరాజగౌడ్

రామాయంపేట, డిసెంబర్ 4: ఓ మహిళను నమ్మించి కల్లు తాగించి బంగారాన్ని దొంగలించిన వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. బుధవారం రామాయంపేట సీఐ వెంకటరాజగౌడ్ నిర్వహించిన సమావేశంలో నిందుతులను ప్రవేశపెట్టి, కేసు వివరాలు తెలిపారు. దుబ్బాక మండలం చెల్లాపూర్ గ్రామానికి చెందిన బండ్ల నర్సవ్వకు చిన్నంకరంపేట మండలం మోజుపురి తండాకు చెందిన ధరావత్ భూలీ, ఆమె భర్త ధరావత్ శ్రీను కలిసి మాయమాటలు చెప్పి రామాయంపేటలోని కాళ్లగడ్డకు తీసుకెళ్లి, అప్పటికే వారు తెచ్చుకున్న కల్లును నర్సవ్వకు తాగించారు. మహిళ స్పృహ తప్పి పడిపోగానే ఆమె ఒంటిపై ఉన్న బంగారం, వెండి కడియాలు తీసుకుని వెళ్లిపోయారు. రూ.40వేల విలువ చేసే వస్తువులను కాజేసి, రామాయంపేట బస్టాప్‌లో ఆమె వదిలేశారు. నర్సమ్మ ఆటో డ్రైవర్‌కు జరిగిన విషయం చెప్పింది. దీంతో ఆటో డ్రైవర్ నర్సమ్మను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు చేయించాడు. వెంటనే పోలీసులు సీసీ కెమెరాల ద్వారా ఇద్దరు నిందితులను గుర్తించారు. బుధవారం నిందితులను పట్టుకుని వారి వద్ద వివరాలు సేకరించారు. బంగారం, వెండి కడియాలు, నగదును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేయించిన ఆటో డ్రైవర్‌ను సన్మానించారు.

## తల్లీకూతురు అదృశ్యం.. కేసు నమోదు

శివ్వంపేట, డిసెంబర్ 4: తల్లీకూతురు అదృశ్యమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిం ది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వి వరాల ప్రకారం.. మండలంలోని శభాష్‌పల్లికి చెందిన ముచ్చర్ల రమేశ్‌కు మూడేండ్ల క్రితం పోతారం గ్రామానికి చెందిన పూజతో వివాహమైంది. వారికి ఒక పాప. ఈ నెల 3న రాత్రి అందరూ పడుకోగానే 2గంటల ప్రాంతంలో పూజ తన కూతురు నిశితను తీసుకుని వెళ్లిపోయింది. తెలిసిన వారి వద్ద, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలే దు. వెల్దుర్తి మండలంలోని ఓ వ్యక్తితో వెళ్లినట్లు తనకు అనుమానం ఉన్నదని పూజ భర్త రమేశ్ ఫిర్యాదు చేశాడు. ఈ మేర కు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



తల్లీకూతుర్లు (ఫైల్)

## బంగ్లాదేశ్ హిందువులపై ఆకృత్యాలు ఆపాలి

మెదక్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న ఆకృత్యాలను ఆపాలని, ఇస్కాన్ సన్యాసి చిన్మోయ్ కృష్ణదాస్‌ను జైలు నుంచి విడుదల చేయాలని హిందూ ఐక్య వేదిక సభ్యులు సాయిబాబ అన్నారు. బుధవారం బంగ్లాదేశ్ హిందువుల రక్షణకు మెదక్ రాందాస్ చౌరస్తా వద్ద సంఘీభావ సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కల్వకుంట్ల శివాలయం పంతులు శ్రీమాన్ శివ, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దేశాయిపేట లింగమూర్తి, శిరిగ ప్రభాకర్, రమేశ్, అయ్యప్ప మాలాధారులు, మహిళలు పాల్గొన్నారు.



## వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన



పోచారం అభయారణ్యంలో అవగాహన కల్పిస్తున్న ఎఫ్ఆర్‌వో మనోజ్‌కుమార్



రామాయంపేట వివేకానంద విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన

మెదక్ రూరల్, డిసెంబర్ 4: వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా హవేళీఘనపూర్ మండలం పోచారం అభయారణ్యంలో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. బుధవారం బూరుగుపల్లి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు వ్యాసరచన, పక్షుల పరిశీలన, వనదర్శిని, డిజిటల్ ఆవిష్కరణల గురించి వివరించారు. ఎఫ్ఆర్‌వో మనోజ్‌కుమార్, ఎఫ్ఎస్‌వో స్రవంతి, బీట్ అధికారులు రాము, ప్రియాంక, సిబ్బంది ఉన్నారు

**రామాయంపేటలో..**

రామాయంపేట, డిసెంబర్ 4: ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవాన్ని పట్టణంలోని వివేకానంద విద్యాలయంలో వన్యప్రాణులపై అవగాహన కల్పించి, ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో డీఆర్‌వో శ్రీనివాస్, వివేకానంద విద్యాలయం హెచ్ఎం రామ్‌కుమార్, ఉపాధ్యాయులు, ఫారెస్టు అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆశ వర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలి

మెదక్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): ఆశ కార్మికులకు రూ.18 వేల వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ నగేశ్, డీఎంహెచ్‌వో శ్రీరాంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కే.నర్సమ్మ మాట్లాడుతూ ఆశలు 20 ఏండ్లుగా సేవలు అందిస్తున్నప్పటికీ పనికి తగిన పారితోషకం చెల్లించడం లేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి, ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి సావిత్రి, ఆశ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు సబిత, కవిత, చంద్రకళ, సప్న, రేణుక, శ్యామల, మంజుల, లక్ష్మి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్ నగేశ్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న ఆశలు

## బాల్య వివాహాలపై అవగాహన



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు

వెల్దుర్తి, డిసెంబర్ 4: బాల్య వివాహాలు చేసుకోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని విజన్ ప్రాజెక్టు ఆర్గనైజర్ రవి అన్నారు. బుధవారం వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల వేధింపులపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో వివాహాలు చేస్తే శారీరకంగా, మానసికంగా, అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. బాలకార్మిక చట్టం ప్రకారం, వేధింపులకు గురిచేస్తే పోక్సో కేసులను నమోదు చేస్తారన్నారు. హెచ్ఎం సాంబయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనం అందించాలి



చేగుంట మండలం రెడ్డిపల్లిలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్



నర్సాపూర్: కేజీబీవీలో సరుకులు పరిశీలిస్తున్న డీఆర్‌డీవో శ్రీనివాస్‌రావు

**- కలెక్టర్ రాహుల్‌రాజ్**

చేగుంట, డిసెంబర్ 4: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. చేగుంట మండలంలోని రెడ్డిపల్లి కేజీబీవీలో బుధవారం తనిఖీ చేశారు. వంటగది, కిచెన్‌షెడ్ పరిసరాలు, వంట పదార్థాలు, నూనెలు, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థుల చదువులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 105 సంక్షేమ, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలు, వెయ్యి అంగన్‌వాడీ సెంటర్లు, 921 ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయన్నారు. వాటి పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్డీవో, మండలస్థాయిలో ప్రత్యేక అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తూ గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ అందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన ఆహార పదార్థాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట తూప్రాన్ ఆర్డీవో జైచంద్రారెడ్డి, చేగుంట తహసీల్దార్ నారాయణ, ఆర్ఐ నర్సింగ్‌యాదవ్, కేజీబీవీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉన్నారు.

**కర్నాల్‌పల్లి గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్**

మండలంలోని కర్నాల్‌పల్లి గ్రామాన్ని కలెక్టర్ రాహుల్‌రాజ్ సందర్శించారు. చేగుంట పంచాయతీ మున్సిపాల్‌గా ఏర్పాటు కానున్నందున కర్నాల్‌పల్లి పంచాయతీని మున్సిపల్‌లో విలీనం చేయాలని గ్రామస్తుల కోరిక మేరకు గ్రామాన్ని కలెక్టర్ సందర్శించి, గ్రామస్తులతో మాట్లాడారు. మాజీ సర్పంచులు సంతోష్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నర్సింహులు, రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పుష్పలత తదితరులున్నారు.

**నాణ్యమైన భోజనాన్ని అందించాలి: డీఆర్‌డీవో**

నర్సాపూర్, డిసెంబర్ 4: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని డీఆర్‌డీవో శ్రీనివాస్‌రావు సూచించారు. బుధవారం నారాయణపూర్‌లోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల హాస్టల్‌ను డీఆర్‌డీవో తనిఖీ చేశారు. హాస్టల్‌లోని వసతులు, భోజనం, సరుకులను పరిశీలించారు. ఆయనతో ఎంపీడీవో మధులత, ఎంఈవో తారాసింగ్ ఉన్నారు.

# వేర్వేరు పోటీలకు క్రీడాకారుల ఎంపిక



అమానద్దీన్‌ను అభినదిస్తున్న కళాశాల అధ్యాపక బృందం

**జాతీయ క్రీడలకు విద్యార్థి ఎంపిక**

మెదక్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాల పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం (ఎంపీసీఎస్) చదువుతున్న మొహమ్మద్ అమానుద్దీన్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ హుస్సేన్ తెలిపారు. అంతర్ కళాశాలల పోటీల్లో అమానుద్దీన్ 100 మీటర్లు, 400 మీటర్ల రేలే పరుగులో పాల్గొని బంగారు పతకం సాధించాడు. దీంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఏ.మధుసూదన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇన్‌చార్జి ఫిజికల్ డైరెక్టర్ పి. వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో అమానుద్దీన్‌ను అధ్యాపక బృందం సన్మానించింది. కార్యక్రమంలో కళాశాల గేమ్స్ కమిటీ సభ్యులు డాక్టర్ విశ్వనాథం, సుధారాణి, హరిత తదితరులు పాల్గొని అమానవద్దీన్‌ను అభినదించారు.

**సీనియర్ మహిళా కబడ్డీ క్రీడాకారుల ఎంపిక**

పాపన్నపేట, నవంబర్ 24: జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మహిళా కబడ్డీ క్రీడాకారుల జిల్లా జట్టు ఎంపికైనట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేశ్ ప్రకటనలో వెల్లడించారు. బుధవారం మెదక్ మండలం మాచవరం కల్పవన్ వెంచర్‌లో ఎంపిక నిర్వహించినట్లు పేర్కొన్నారు.

**సీఎం కప్ క్రీడలకు పేర్ల నమోదు**

వెల్దుర్తి, డిసెంబర్ 4: ఈ నెల 7 నుంచి నిర్వహించనున్న సీఎం కప్ క్రీడాలకు క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ఉమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు గ్రామ, మండల, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో జరుగుతాయని పేర్కొన్నారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగా, బ్యాడ్మింటన్, చెస్, కిక్ బాక్సింగ్, బాస్కెట్ బాల్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.



టేక్మాల్‌లో వాలీబాల్ టోర్నీని ప్రారంభిస్తున్న ఆర్డీవో

**రేపటి నుంచి సీఎం కప్ క్రీడాపోటీలు**

చిన్నశంకరంపేట, డిసెంబర్ 4: మండలంలోని అన్ని పాఠశాలలో ఈ నెల 6న సీఎం కప్ క్రీడాపోటీలు నిర్వహించాలని ఎంపీడీవో దామోదర్ సూచించారు. 10, 11వ తేదీల్లో నిర్వహించే చిన్నశంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండలస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

**వాలీబాల్ టోర్నీ ప్రారంభం**

టేక్మాల్, డిసెంబర్ 4: మండలంలోని కాదులూర్‌లో బొంపల్లి రాజయ్య స్మారకార్థం నిర్వహిస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీని ఆర్డీవో రమాదేవి బుధవారం ప్రారంభించారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిది



కౌడిపల్లిలో..



నర్సాపూర్‌లో..

కౌడిపల్లి, డిసెంబర్4: సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరంలాంటిదని కౌడిపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుర్గరెడ్డి అన్నారు. బుధవారం కౌడిపల్లికి చెందిన్న జోగిపేటా రాజుగౌడ్‌కు రూ.52,500 చెక్కును నర్సాపూర్ ఎంఎల్ఏ సునీతా లక్ష్మా రెడ్డి సహకరంతో మంజురు అవ్వడంతో నేరుగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి చెక్కు అందచేశారు. కార్యక్రమంలో నాయకులు నవీన్, సందీప్, బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రతాప్ గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో..**

నర్సాపూర్, డిసెంబర్ 4: నాగులపల్లి గ్రామానికి చెందిన తాళ్ల రవికుమార్ అనారోగ్యంతో దవాఖానలో చేరాడు. సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైన చెక్కును మాజీ సర్పంచ్‌లు జీవన్‌రెడ్డి, సేనాధిపతి, బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ బాధితుడికి బుధవారం అందజేశారు.

**శివ్వంపేటలో..**

శివ్వంపేట, డిసెంబర్ 4: మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ముంద్రతి లచ్చయ్యకు ఎమ్మెల్యే సునీతారెడ్డి సహకారంతో రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును చింతస్వామి, నాయిని దామోదర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బబ్బూరి వెంకటేశ్ యాదవ్, పిల్లి శివకుమార్, డాక్టర్ సంద్ర సుదర్శన్, బుర్ర పెద్దపోచగౌడ్, పిల్లి కృష్ణ, బోను పుల్లయ్య, గుల్లయ్యగారి రాములు, జనుముల గణేశ్, పిల్లి కిష్టయ్య, పిల్లి శ్రీనివాస్ సత్తయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.



శివ్వంపేటలో..

## ప్రజానాయకుడిని టచ్ చేస్తే కార్యకర్తలందరం ఉవ్వెత్తున లేస్తాం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ

శివ్వంపేట, డిసెంబర్ 4: సిద్దిపేట ముద్దుబిడ్డ, ప్రజానాయకుడిని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా కేసుల పాలు చేస్తే బీఆర్ఎస్ కార్యకర్తలందరం ఉవ్వెత్తున లేస్తామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ హెచ్చరించారు. బుధవారం దంతాన్‌పల్లి గ్రామంలో కార్యకర్తలతో కలసి విలేకరులతో మాట్లాడారు. చక్రధర్‌గౌడ్ ఒక చీటర్, గతంలో విద్యార్థులు, యువకులను మోసం చేస్తే, అతనిపై బీఆర్ఎస్ ప్రభుత్వం కేసులు పెట్టిందన్నారు. అలాంటి చీటర్‌తో ప్రజానాయకుడిపై కేసులు పెడతారా అని ప్రశ్నించారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హరీశ్‌రావును మానసికంగా కుంగదీసేందుకు అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. హరీశ్‌రావును అరెస్టు చేస్తే లక్షలాది మంది తిరగబడుతారన్నారు. సమావేశంలో రైతు సమన్వయ సమితి మాజీ మండలాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ కన్నారం దుర్గేశ్, నాయకులు ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య, జగన్‌రెడ్డి, దేవలింగం, రమేశ్ ఉన్నారు.

### ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

రామాయంపేట, డిసెంబర్ 4: ఇంటర్‌లో ఉత్తమ ఫలితాల సాధనకు అధ్యాపకులు కృషి చేయాలని ఇంటర్ విద్యాశాఖ జిల్లా అధికారి మాధవి పేర్కొన్నారు. బుధవారం రామాయంపేట ప్రభుత్వ కళాశాలను సందర్శించారు. ఒకేషనల్ కోర్సులో శిక్షణ పొందుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి శిక్షణను పూర్తి చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. సబ్జెక్టు వారీగా తమ శిక్షణను ఆమె వెంట ప్రిన్సిపాల్ హిమజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ మల్లేశం, లెక్చరర్లు బాలప్రకాశ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాసచారి, నర్సింహులుగౌడ్, బాబురావు, శ్రీశైలం, యాదగిరి, స్వామి, సురేశ్, శ్రీదేవి, మంగ ఉన్నారు.

### కాలేజీకి తప్పనిసరిగా హాజరుకావాలి

వెల్దుర్తి, డిసెంబర్ 4: కళాశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని, హాజరు శాతం తక్కువగా ఉంటే పరీక్షలు రాయడానికి ఇబ్బంది అవుతుందని, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు సూచించారు. బుధవారం కళాశాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు.

### ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ



శివ్వంపేట, డిసెంబర్ 4: చెన్నాపూర్‌లో తునికి కేవీకే (మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీ అగ్రికల్చర్) విద్యార్థులకు ఆరోగ్యంపై బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. రసాయనాలు మితవాడకం, ప్రకృతితో అనుసంధానం వంటి అంశాలపై వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు స్నేహ, శిరీష, శైలజ, సింధు, శృతి, పంచాయతీ కార్యదర్శి శోభారాణి, మాజీ సర్పంచ్ బోళ్ల భారతి భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

### పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

పెద్దశంకరంపేట, డిసెంబర్ 4: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు హరీశ్‌కుమార్ స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. సెప్టెంబర్ 2004 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం అమలు చేయడంతో నష్టం వాటిల్లుతున్నదన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



నర్సాపూర్: పెద్దచింతకుంటలో విద్యార్థుల ర్యాలీ



తూప్రాన్: అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ పుష్పన్‌కుమార్

నర్సాపూర్, డిసెంబర్ 4: యువత డ్రగ్స్, మత్తు వీడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దామోదర్ సూచించారు. బుధవారం పెద్దచింతకుంటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎయిడ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి సురేశ్‌కుమార్, శ్రీనివాస్, అధ్యాపకులు అనిత, రమేశ్, హేమంత్, వలంటీర్లు పాల్గొన్నారు.

**తూప్రాన్‌లో..**

తూప్రాన్, డిసెంబర్ 4: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని టీఎస్ యాంటీ నార్కోటిక్ డీఎస్పీ పుష్పన్ కుమార్ అన్నారు. తూప్రాన్‌లోని గీతా జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. కార్య క్రమంలో ఇన్‌స్పెక్టర్ రాము, రంగకృష్ణ పాల్గొన్నారు.

**యాంటీ డ్రగ్స్ కమిటీ చైర్మన్‌గా శశిధర్**

చిన్నశంకరంపేట, డిసెంబర్ 4: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేశారు. చైర్మన్‌గా ప్రిన్సిపాల్ శశిధర్, కో ఆర్డినేటర్‌గా రసాయనశాస్త్ర అధ్యాపకుడు అనిల్‌కుమార్, సభ్యులుగా విద్యార్థు లు పల్లవి, మధుమిత, భానుతేజ, మహేందర్ నియమించారు.



## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

శివ్వంపేట, డిసెంబర్ 4: మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకుని, వారి సేవలు మననం చేసుకోవాలని మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావు అన్నారు. మండలంలోని పోతులబొగుడలో గ్రామ దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు సామల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి సామల వెంకటేశ్, ఆకుల యాదగిరి, ప్రవీణ్, మెట్టు నాగరాజు, గద్దె శ్రీకాంత్, మెట్టు బాబు, కిష్టయ్య ఉన్నారు.



### గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా మధులత



నర్సాపూర్, డిసెంబర్ 4: గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా నర్సాపూర్ ఎంపీడీవో మధులత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవన్‌లో అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎంపీడీవో మధులతకు నియామక పత్రాన్ని అందజేశారు.

### సెల్ ఫోన్ అప్పగింత



పెద్దశంకరంపేట, డిసెంబర్ 4: కమలాపు రం గ్రామానికి చెందిన నిమ్మ గోపాల్ 15 రోజుల క్రితం తన ఫోన్ పోగొట్టుకున్నాడని పెద్దశంకరంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్‌లో సెల్‌ఫోన్ రికవరీ చేసి గోపాల్‌కు బుధవారం అందజేశారు.

### ఓపెన్ స్కూల్ గడువు పొడిగింపు

పాపన్నపేట, డిసెంబర్ 4: ఓపెన్ స్కూల్ అడ్మిషన్ గడువు పొడిగించినట్లు ఓపెన్ స్కూల్ మండల కోఆర్డినేటర్ మహేశ్వర్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ రియాజ్ అహ్మద్ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 వరకు అపరాధ రుసుంతో పరీక్ష ఫీజు చెల్లించవచ్చని, వివరాలకు 9912335581 ఫోన్ నెంబర్ లేదా పాపన్నపేట పాఠశాలలో సంప్రదించాల్సిందిగా సూచించారు.

### ఇసుక డంప్ సీజ్

చిలిపిచెడ్, డిసెంబర్ 4: బండపోతుగల్‌లో నిల్వ ఉంచిన ఇసుకను సీజ్ చేసినట్లు తహసీల్దార్ ముసాద్దిక్ తెలిపారు. మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుకను డంప్ చేసినట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ ఇసుకను శనివారం వేలం వేస్తామని తెలిపారు.

### అభ్యాసన దీపికతో గణిత సాధన చేయాలి

పాపన్నపేట, డిసెంబర్ 4: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయాల చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి అన్నారు. బుధవారం పాపన్నపేట గ్రంథాలయాన్ని సందర్శించారు. జిల్లాలో 20 గ్రంథాలయాల్లో సిబ్బంది కొరత ఉన్నదని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కొరతను అధిగమించేందుకు కృషి చేస్తామన్నారు. ఆమె వెంట ఉమ్మడి జిల్లా సెక్రెటరీ వంశీకృష్ణ, పాపన్నపేట గ్రంథాలయాధికారి నరేందర్‌రెడ్డి ఉన్నారు.

### నర్సాపూర్‌లో వాహనాల తనిఖీలు

నర్సాపూర్, డిసెంబర్ 4: పట్టణంలోని చౌరస్తాలో సీఐ జాన్‌రెడ్డి, ఎస్సై లింగం ఆధ్వర్యంలో క్యూటీఆర్, నార్కోటిక్స్ డాగ్‌తో వాహనాల తనిఖీ చేపట్టారు. హోటళ్లు, దాబాలు, రెస్టారెంట్లు తనిఖీ చేశారు.

### బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

శివ్వంపేట, డిసెంబర్ 4: చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన సయ్యద్ ఎజాస్ ఇటీవల మృతిచెందాడు. బుధవారం మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా రూ. 10వేల ఆర్థిక సాయాన్ని స్థానిక నాయకుల ద్వారా అందజేశారు.

### ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి

అల్లాదుర్గం, డిసెంబర్ 4: అల్లాదుర్గం ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఎంపీడీవో చంద్రశేఖర్‌కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ అల్లాదుర్గం ఫీల్డ్ అసిస్టెంట్ సక్కుబాయి స్థానంలో ఆమె భర్త గంగారాం విధులు నిర్వహిస్తున్నాడని, దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. పని చేస్తున్నట్లు రికార్డులు నమోదు చేస్తున్నాడన్నారు. లతీఫ్, బేతయ్య, వినోద్, నాగరాజు వినతి పత్రం అందజేశారు.

**CHANGE OF NAME**

I, **VENNELA NALLELLA** (New Name) H.No: 5-12/74/285, Greenfield Senthan Homes, near Narendra Nagar, Ameenpur Sangareddy. Dist Pin-502032. TG, I have changed my name from **VENNELA GOPU** to **VENNELA NALLELLA** and solemnly declare.

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client Sri Muriki Sharabaiah, S/o. Krishnaiah, Occu: Business, R/o. Ramayampet Town and Mandal, Medak District has entered in to an agreement of sale with 1. Kokunda Ram Chander, S/o. Kistaiah and 2. Kokunda Siddhalaxmi, W/o. Ram Chander, both are R/o. H.No. 5-34/2, Ramayampet Town and Mandal, Medak District and a considerable advance amount has been paid in respect of the agricultural lands in Sy.No(s). 428/A8/2 extent Ac. 1-13 gts., 428/A9/2 extent Ac. 1-13 gts. and 437/A3/1 extent Ac. 0-14 gts. from Kokunda Ram Chander and 437/A3/2 extent Ac. 0-08 gts., 437/A4 extent Ac. 0-15 gts., 437/A6 extent Ac. 0-31 gts., 437/A7 extent Ac. 0-15 ½ gts., 437/A8 extent Ac. 0-15 ½ gts., 439/A1 extent Ac. 0-09 gts., 439/A2 extent Ac. 0-09 gts., 440/A3 extent Ac. 0-04 gts., 441/A1 extent Ac. 0-2 ½ gts., 441/A2 extent Ac. 0-02 ½ gts., 442/A1 extent Ac. 0-04 gts., 442/A2 extent Ac. 0-04 gts., 443/A1 extent Ac. 0-3 ½ gts. and 443/A2 extent Ac. 0-3 ½ gts. from Kokunda Siddhalaxmi, total admeasuring Ac.06-11 guntas, situated at Nizampet Village and Mandal, Medak District, bounded by East: Mud Road, West: Agricultural land of Chandra Reddy, North: Pothareddy Cheruvu and South: Agricultural Land of Chandra Reddy.

If anybody is having any sort of right, title, interest, claim or objection with regard to the above said property, they may intimate the same to the undersigned in writing with all relevant documents within 7 days from the date of publication of this notice, if no claims/objections are received within the same period my client shall proceed with the transaction and no claims will be entertained thereafter.

**G.KALI PRASAD, Advocate**
**Gajwel, 9440493461.**